# కుటుంబ సర్వే ను సమర్థవంతంగా నిర్వహించండి - ఢ్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**-మీ సమర్థతపైనే సర్వే విజయం ఆధారపడి ఉంది**
**-కలెక్టర్లు ఎనుమరెటర్ లతో విస్తృతంగా మాట్లాడాలి**
**-మంత్రులు, ఎమ్మెల్యేల కు సమాచారం ఇవ్వండి**
**-సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయండి**
**-దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది..**
**-అధికారుల వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్, నవంబర్ 9: హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఏనుమరెటర్లతో విస్తృతంగా మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై



ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ, నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయని,, కలెక్టర్లు ఎనుమరెటర్ల తో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు ఏంటో వెను వెంటనే తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు.

కృష్ణనీర్ పకడ్బందీగా రూపొందించారని,, ఎనిమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారని, , హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అంటూ అధికారులను ప్రశంసించారు. . ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇదని, మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు.

యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తాన్య యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది,అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో పోలీస్ అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శనివారం రోజున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా ఎస్పీ హాజరై, వైద్య శిబిరాన్ని



ప్రారంభించి పోలీస్ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నారు.

ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకుసీబీపీ, ఆర్బిఎస్, ఆరేఫ్టి, ఎల్ఎఫ్టి లిపి డి ప్రొఫైల్, సీయుఇ, బీఎంఐ, ఈసీజీ, 2 డి కో, కంటి కంటి పరీక్షలు నిపుణులైన ఆర్థోపెడిక్, జనరల్ ఫీసిషియన్, జనరల్ సర్జరీ, ఆప్తల్ మిక్, గైనకలజీ, కార్డియాలజీ, న్యూరో వైద్య ,ఆప్తమలజీ నిపుణులతో పరీక్షలు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూనిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు,యోగ, క్రీడల నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని,ప్రజలకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో కూడా వివరించారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించాం. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. పిలువగానే వచ్చి అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఎల్వి ప్రసాద్, అశ్విని హాస్పిటల్, తారక రామ హాస్పిటల్, కృష్ణ న్యూరో హాస్పిటల్, కొనార్క్ హాస్పిటల్ం,యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐలు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది, కుటుంబ సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజున సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసి సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని దర్యాప్తు కేసుల స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు సంబంధించిన అంశాలపై తనిఖీ చేసి ప్రతీ కేసులో నేరస్తులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూశాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలన్నారు.ఎస్సీ,ఎస్టీ,ఫోక్సో కేసులలో నేరస్తులకు నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ ,ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరగతిన పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు.సబ్ డివిజన్ స్థాయి అధికారి పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచు సందర్శిస్తూ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో పాటు కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరిగేందుకు స్టేషన్ అధికారులకు పలు సూచనలు అందించాలన్నారు.సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,ప్రధానంగా రౌడీ షీటర్ల వ్యవహారంపై నిరంతరం నిఘా పెట్టడంతో పాటు, కొత్తగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై నూతనంగా రౌడీ షీట్లు తెరవాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూనే అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.




# ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది.. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే

హైదరాబాద్, నవంబర్ 9:మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన నివాసంలో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు.

ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలని అన్నారు. సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని.. అంతేతప్ప కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని సూచించారు. అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి అని తెలిపారు. మాకు మాటలు రావను కుంటున్నారా.. ఇవాళ మొదలపెడితే రేపటి వరకు మాట్లాడతానని తెలిపారు. రౌడీ పంచాయితీలు చేయడం తమకు కూడా తెలుసని చెప్పారు. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మీకు బాధ్యతను అప్పగించారు.. బాధ్యతాయుతంగా సేవ చేయాలని సూచించారు. అరెస్టులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు.

బీఆర్ఎస్ నాయకులు భయపడవద్దని.. మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం మనదే విజయమని ధీమా వ్యక్తం చే శారు. కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయిందని తెలిపారు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు.

# డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్న ముంబై క్రైమ్ బ్రాంచ్

నిషేధిత డ్రగ్స్‌ను సప్లయ్ చేస్తున్న నలుగురు వ్యక్తులను ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన యాంటీ నార్కొటిక్స్ సెల్‌లోని కండివాలీ విభాగం పోలీసులు మలాడ్, మాల్వానీ ఏరియాల నుంచి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.2.36 కోట్ల విలువ చేసే 594 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు.

అరెస్టయిన నలుగురు డ్రగ్స్ సప్లయర్స్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. అయితే వాళ్లు ముంబైలో ఎవరికి ఆ డ్రగ్స్‌ను సప్లయ్ చేస్తున్నారనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది. ఆ మేరకు పోలీసులు నిందితులను ఇంటరాగేట్ చేస్తున్నారు. కాగా గత 10 నెలల్లో ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన నార్కొటిక్ సెల్ పోలీసులు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్న 146 మందిని అరెస్ట్ చేశారు.

డ్రగ్స్ సరఫరాకు సంబంధించి మొత్తం 68 కేసులు నమోదు చేశారు. మొత్తం రూ.55 కోట్ల విలువ చేసే 3,010 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశారు. ఈ విషయాన్ని ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం సాయంత్రం వెల్లడించారు.

# సోరియాసిస్ సమస్యకు 'సోకేర్'తో ఉపశమనం




హైదరాబాద్, నవంబర్ 9:సోరియాసిస్ చికిత్సకు అద్భుతంగా పని చేసే 'సోకేర్' ఆయిల్‌ను బేగంపేటలోని ది ప్లాజాలో పర్పుల్ లైఫ్ సైన్సెస్ శనివారం విడుదల చేసింది. ఈ సందర్భంగా పర్పుల్ లైఫ్ సైన్సెస్ ఆర్‌డీడీ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ సోరియాసిస్ తో బాధపడే వారికి ఈ ఆయిల్ అద్భుతంగా పని చేస్తుందన్నారు. ప్రకృతి ద్వారా లభ్యమయ్యే వాటితో మనిషికి వచ్చే వ్యాధులను నయం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశోధన ఆధారిత సంస్థ పర్పుల్ లైఫ్ సైన్సెస్ పరిచయం చేస్తున్న మొదటి ఉత్పత్తి ఇదన్నారు. ఇది యాక్టివ్ హెర్బల్ ఎక్స్ట్రాక్ట్, హ్యూమెక్టెంట్ కలయిక అన్నారు. సోరియాసిస్ లక్షణాలను సమర్థవంతంగా తగ్గిస్తుందన్నారు. ఎర్రటి చారలు, డ్రై స్కిన్, క్రాకడ్ స్కిన్, దురద, మంటలా ఉన్న ఈ ఆయిల్ తో ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ ఉత్పత్తిలో అంతోసయానిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సహా బకుచియోల్, ప్సోరాలిడిన్, ప్సోరాలెన్ వంటి పదార్థాలు ఉన్నాయన్నారు. అంతోసయానిన్ ఆక్సిడేషన్ విరోధక, ఇన్ఫ్లమేషన్ నిరోధక గుణాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని తెలిపారు. సోరియాసిస్ లక్షణాలను తగ్గించడంలో దోహదపడుతుందని చెప్పారు. పర్పుల్ కార్న్ ని వాణిజ్య పద్ధతిలో సాగు చేస్తున్న ఒకే ఒక్క భారతీయ కంపెనీ పర్పుల్ లైఫ్ సైన్సెస్ అన్నారు. దీని నుంచి ఆంథోసైనిన్ సేకరిస్తున్నామని చెప్పారు. సోకేర్ ఎటువంటి దుష్ప్రభావాలు లేని ఆయిల్ అన్నారు. ఎందుకంటే, ఇందులో సింథటిక్ పదార్థాలు లేవన్నారు. ఇది సోరియాసిస్ కు ప్రభావవంతంగా పని చేస్తుందన్నారు. సోకేర్ తో సైన్స్ కచ్చితత్వంతో ప్రకృతి శక్తిని అందజేస్తున్నామని తెలిపారు. ఇది రాజీ లేకుండా ఉపశమనాన్ని అందిస్తుందన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. పర్పుల్ లైఫ్ సైన్సెస్ అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే ఉత్పత్తులపై పని చేస్తుందన్నారు.

# ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-తంగళ్ళపల్లిలో సర్వే విధానం పరిశీలన**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో శనివారం ప్రారంభం కాగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోని 0060, 0061/ఏ/ఏలో అధికారులు, సిబ్బంది సర్వే చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు.



అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే మొదలు పెట్టామని తెలిపారు. ప్రభుత్వం అందించిన ప్రొఫార్మా ప్రకారం అన్ని కుటుంబాల వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వేకు వచ్చే వారికి ప్రతి కుటుంబం వారి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమాచారం ప్రతి పథకానికి, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రణాళికలకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

సర్వే చేయనున్న గ్రామాలు, వార్డ్ ల సమాచారం స్థానికులకు ఇవ్వాలని ఆదేశించారు.

ఇక్కడ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై పార్టీ శ్రేణుల తిరుగుబాటు..

అమరావతి నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నాయకుడంటే జగన్ మాత్రమే.. మా నాయకుడి ముందు అంతా బలాదూర్.. దమ్ముంటే రండి.. మా పార్టీ పేరు చెబితే ఒక్కొక్కడు పోసుకుంటాడు.. 2019 నుంచి 2024 వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి వినిపించిన మాటలు ఇవే.. అధికారం ఉందనే అహంతో తాము ఏమి చేసినా చెల్లుతుందనుకుని ఇష్టారాజ్యంగా రెచ్చిపోయారు. పార్టీ శ్రేణులు హద్దులు దాటుతుంటే హెచ్చరించాల్సిన మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సైలెంట్‌గా ఉండటమే కాకుండా.. విపక్ష పార్టీ నాయకులను, తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని లక్ష్యంగా చేసుకుని, వ్యక్తిగత జీవితాల గురించి సామాజిక మాధ్యమాల్లో ఇష్టారాజ్యంగా మాట్లాడేవిధంగా ప్రోత్సహించారనే ఆరోపణలు ఉన్నాయి. తమ పార్టీ అధ్యక్షుడు స్వయంగా చెప్పడంతో శ్రేణులు సైతం రెచ్చిపోయారు. సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తీరా వైసీపీపై పీకల దాకా కోపంతో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్ పార్టీని ఘోరంగా ఓడించారు. వైసీపీ అరాచకపాలనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించారు. అంతేకాదు.. అధికారం ఉందనే అహంకారంతో ఇష్టారాజ్యంగా రెచ్చిపోయిన, ఫేక్ అండ్ పేటీఎం బ్యాచ్‌లపై చర్యలు తీసుకోవాలనే విధంగా ప్రజలు ఎన్నికల్లో తీర్పు చెప్పారు. దీంతో ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టడంతో వైసీపీ కార్యకర్తలకు తత్వం బోధపడినట్లైంది. ఓ వ్యక్తి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం తమ జీవితాలను నాశనం చేసుకున్నామని ఆలస్యంగా తెలుసుకున్నారు. పోలీసులు చర్యలు మొదలుపెట్టడంతో తమను వదిలేయండి.. వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకే తాము అనుచిత పోస్టులు, వ్యాఖ్యలు చేశామంటూ క్షమాపణలు కోరుతున్నారు.

అప్పుడు అలా ...

2019-24 మధ్య కాలంలో వైసీపీ అండదండలు చూసుకుని ఓ నటి జనసేన, టీడీపీ నాయకులతో పాటు ఆ పార్టీ అభిమానులపై అనుచిత పోస్టులు పెట్టడంతో పాటు.. అసభ్యకర పదజాలంతో వీడియోలు విడుదల చేశారు. రాజకీయ విమర్శలు కాకుండా.. కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని, వ్యక్తిగత జీవితాలపై అసత్య ప్రచారాలు చేస్తూ ఐదేళ్ల పాటు తాము ఏం చేసినా చెల్లుతుందనేవిధంగా ప్రవర్తించారు. కేవలం నటి మాత్రమే కాదు.. వైసీపీ సోషల్ మీడియాతో పాటు.. కొంతమంది జగన్మోహన్ రెడ్డి సొంత సామాజికవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడి మెప్పుకోసం పరిమితులు దాటి ప్రవర్తించిన సందర్భాలున్నాయి. భారతదేశంలో చట్టాల ప్రకారం ఎవరైనా వ్యక్తి ఉద్దేశపూర్వకంగా తప్పుచేస్తే చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే. ఈ విషయం తెలిసినప్పటికీ వైసీపీకి అధికారం శాశ్వతం అనే భావనతో కొందరు పేటీఎం బ్యాచ్ ఇష్టారీతిలో రెచ్చిపోయారు. తీరా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పుడు పనులకు పాల్పడ్డవారిపై చర్యలకు ఉపక్రమించడంతో పేటీఎం బ్యాచ్ తోకముడిచింది. తమకు ఏ పాపం తెలియదని, అధిష్టానం ఒత్తిడి, ఆదేశాలతోనే తప్పుడు పనులు చేశామంటూ వీడియోలు విడుదల చేస్తున్నారు.

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తమకు ఎదురులేదనుకుని రెచ్చిపోయిన వారంతా ప్రస్తుతం క్షమాపణలు కోరుతున్నారు. ఒక్క క్షమాపణలతో చేసిన తప్పులను, అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోగలరా.. వారి తప్పుడు ప్రచారానికి, తప్పుడు పనులకు అవతలి వ్యక్తులు పడిన బాధకు ఎవరు బాధ్యత వహిస్తారు. ఒక్క సారీతో తప్పించుకుంటే ఇదొక అలవాటుగా మారే ప్రమాదం లేకపోలేదు. మరోసారి ఇష్టారీతిలో తప్పుడు ప్రచారం చేయాలంటే భయపడేలా నిందితులను శిక్షించాలని ఏపీ ప్రజలు కోరుతున్నారు. క్షమాపణ చెప్పారని వదిలేస్తే.. భవిష్యత్తులో మరోసారి తప్పు చేయరనే గ్యారంటీ ఉండదని, సారీ చెప్తే సరిపోతుందనే భావనతో మరికొంతమంది ఇలాంటి పనులు చేసే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎట్టి పరిస్థితుల్లో పేటీఎం బ్యాచ్‌లను వదొలద్దని ఏపీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో మాడ్యు ల్ ఛాంపియస్ అవార్డు

కరీంనగర్, నవంబర్ 9: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూలుకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో మాడుల్ ఛాంపియన్ ఛాంపియన్ అవార్డు దక్కించుకున్నాడు. శనివారం ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థి అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంలో అబాకస్ కు చాలా ప్రత్యేకత ఉన్నదని మరియు అబాకస్ ద్వారా గణితాన్ని చాలా సులభంగా నేర్చుకోవడమే కాకుండా దానిలో నైపుణ్యం పెంపొందించుకోవచ్చని అభిప్రాయం దుతూ ప్రతి ఒక్కరు ప్రాథమిక దశ నుండి అబాకస్ నేర్చుకొని దానిలో ప్రావీణ్యం పొంది గణితంలో నిష్ణాతులు కావాలని సూచించారు. దేశ విదేశాల్లో సైతం అబాకస్ కు చాలా డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని సులభతరం చేయడానికి పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారిని అబాకస్లో గొప్పగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో




ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో హైదరాబాదులోని ప్రముఖ అబాకస్ అకాడమీ వారు నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో పాఠశాలకు చెందినటువం టి బండారి. స్నితిక్, 6వ తరగతి అసమాన ప్రతిభతో మాడ్యుల్ ఛాంపియన్ గా గెలుపొందడం మరి యు అతి తక్కువ సమయంలో గొప్ప అవార్డు గెలుచుకున్న సందర్భం గా పుష్పగుచ్చం అందజేసి భవిష్య త్తులో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తారి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, నవంబర్ 9: (నేటినిజం ప్రతినిధి): వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి పుల్లయ్య-కౌసల్య దంపతుల నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా, కొనకనీచి మోషే, మూడ్ సిద్ధు, రంజాన్, నరసింహ రెడ్డి, నాగేశ్వరరావు, అన్వర్, తదితరులున్నారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020,Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com